


# నవభూమి వరంగల్

అనుబంధం

19 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### బిఆర్ఎస్ రజతోత్సవ సభను

# విజయవంతం చేయాలి

◆ ముస్తాల బాలనర్సయ్య, మాలోత్ రమేష్ నాయక్



**స్టేషన్ ఘన్పూర్ నవభూమి ఏప్రిల్ 18** ఈనెల 27వతేదీన వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలని చిల్పూర్ మండల ఇన్చార్జ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్తాల బాల నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ చిల్పూర్ మండలఇంచార్జి మాలోతు. రమేష్ నాయక్,యూత్ఇంచార్జ్ శివగారి.అంజయ్య, కొమురవెల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ కొంగరి గిరిధర్లు పిలుపునిచ్చారు. తెలంగా ణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట క్లస్టర్ లోని ఫతేపూర్,గార్లగడ్డ కృష్ణాజి గూడెం,పల్లగుట్టగ్రామాలలో గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూత్ నాయకులు, ముఖ్యనాయకులు, మహిళలతో క్లస్టర్ వైజ్ మీటింగ్స్ పెట్టడం జరిగింది. ఈసందర్భంగా రజోత్సవ సభకు సంబంధించి పార్టీ మెటీరియల్ అందజేసి 27న జరగబోయే రజతోత్సవ సభకు సంబందించిన వెహికిల్స్ వివరాలుప్రజలను ఎలా తీసుకువెళ్లాలనే వాటిపై మాట్లాడం జరిగింది. సభకు ఏవిధంగా రావాలో, ఎన్ని వెహికిల్డ్ తీసుకురావాలనే దానిపై చర్చించి తగుసూచనలు,సలహాలిచ్చారు.బిఆర్ఎస్ రజోత్సవసభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈనెల 27వతేదీ ఎల్కతుర్తిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు చిల్పూర్ మండలం నుండి సుమారుగా 5వేలమంది పాల్గొనాలన్నారు. మండలానికి, గడచిన పది సంవత్సరాలు కేసీఆర్ ఎన్నోరకాలుగా మేలుచేశారని, రోడ్లు నీళ్లు ప్రత్యేక మండలం చేసుకోవడంలో అన్నిరకాలుగా అభివృద్ధి చేసుకున్నామనీ అన్నారు. ఈసమావేశంలో నాలుగు గ్రామాల క్లస్టర్ ఇన్చార్జిలు, మాజీసర్పంచ్లు, ఎంపీటీ సీలు, గ్రామఅధ్యక్షులు, గ్రామముఖ్య నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభవైపే ప్రపంచం చూపు

**రాయపర్తి, నవభూమి, :** అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసత్యపు హామీలు, ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరోపించారు.మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో%ో% ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు మేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.రేవంత్‌రెడ్డి సర్కార్ అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పెడితే అబాసుపాలవుతామన్న భావనతోనే ప్రభుత్వం సాహసం చేయడంలేదని మండిపడ్డారు. ఉద్యమ రథసారధి కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభలో ఏం అద్భుతాలు జరుగుతాయో.., గులాబీ బాస్ ఏం ప్రసంగిస్తాడోనని ప్రపంచమంతా ఎల్కతుర్తి సభ వైపే ఉరకలేత్తే ఉత్సాహంతో ఎదురు చూస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, గుడిపూడి గోపాల్‌రావు, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, పూస మధు, గారె నర్సయ్య, రంగారెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, కుందూరు రాంచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




### వృద్ధురాలి హత్య కేసులో

# నిందితుడి అరెస్టు

◆ కేసును ఛేదించిన పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**కాటారం,ఏప్రిల్ 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని ఆదివారం పేట గ్రామానికి చెందిన ఓడేటి మల్లుబాయి (67) అలియాస్ మల్లక్క తేది. 12/04/2025 రోజున రాత్రి దారుణ హత్యకు గురైంది.ఈ ఘటనలో మహదేవపూర్ మండలం కన్నేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న మృతురాలి కూతురు ముల్కల శ్రీదేవి తేది.13/04/2925 రోజున ఇచ్చిన పిర్యాదు మేరకు కాటారం పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ ఆదేశాల మేరకు కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి,మహదేవపూర్ సీఐ రాంచందర్ రావు,కాటారం సీఐ నాగార్జున రావు,కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,ఎస్ఐ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది తో కలిసి నేర స్థలానికి వెళ్లి నేరానికి సంబంధించిన వివరాలను సేకరించి,అనంతరం క్లూస్ టీం,ఫింగర్ ప్రింట్ బ్యూరో,డాగ్ స్క్వాడ్ లతో నెర స్థలమును పరిశీలించి నేరానికి ఉపయోగించిన వస్తువులను సీజ్ చేసారు.కేసు విచారణలో భాగంగా తేది.18/04/2025 శుక్ర వారం రోజున పక్కా సమాచారం మేరకు కాటారం లోని పత్తి మిల్లు వద్ద నిందితుడిని అదుపు లోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీరంచాడు. నిందుతుడు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బారె గూడ గ్రామానికి చెందిన మొరలే శివ అలియాస్ శివాజీ అని,భారీ కులానికి చెందిన వాడనని,డ్రైవర్ గా చేస్తున్నానని వెల్లడించాడు.వివరాల్లోకి వెళితే గత కొద్ది రోజుల క్రితం మృతురాలు ఒడేటి మల్లక్క కోడలు శ్రీలత అనే మహిళతో నిందితుడికి పరిచయం ఏర్పడింది.వాళ్ళు ఇద్దరు కలిసి కొద్ది నెలల పాటు సహ జీవనం కొనసాగించారు. తరువాత కొద్ది రోజులకు నిందితుడు శివ వేధింపులు భరించలేక శ్రీలత అతన్ని వదిలి కాటారం మండలం ఆదివారం పేటకు వచ్చింది.తర్వాత నిందితుడు శ్రీలత ను ఎలాగైనా కలువాలనే ఉద్దేశంతో ఆదివారం పేటకు వచ్చి శ్రీలత ను పలుమార్లు కలుద్దాం అని అడుగగా ఆమె నిరాకరించింది. అందుకు నిందితుడు కక్ష్య సాధింపు చర్యల్లో భాగంగా శ్రీలత వాళ్ళ అత్త ను చంపితే ఆస్తి కోసమే శ్రీలత ఆమెను చంపింది అని ఆ కేసు ఎలాగైనా శ్రీలత మీదకే వస్తుందని,ఆమెను ఏ రకంగా నైనా కేసులో ఇరికించి జైలుకు పంపాలని ఉద్దేశంతో తేది.12/04/2025 రోజున రాత్రి 10.30 గంటలకు నిందితుడు శివ అనుకున్న ప్రకారం మృతురాలు ఇంటికి వెళ్లి,ఆమె నిద్ర పోతున్న సమయంలో ఆమెను చంపాలనే ఉద్దేశం తో అక్కడే సెల్ఫ్ లో ఉన్న గొడ్డలితో ఆమె తల పై పలుమార్లు చనిపోయే వరకు కొట్టగా,మంచం లోనే రక్తం కారుతూ మృతురాలు చనిపోయింది.అది గమనించిన నిందితుడు గొడ్డలి అక్కడే పడేసి ఘటనా స్థలం నుండి పారిపోయినట్లు నేరాన్ని అంగీకరించాడు.ఈ కేసును ఛేదించిన కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి,మహదేవపూర్ సీఐ రాంచందర్ రావు,కాటారం సీఐ నాగార్జున రావు, కాటారం ఎస్ఐ లు మ్యాక అభినవ్,శ్రీనివాస్ లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖర్ ఐపిఎస్ అభినందించారు.

## నేడు రేపు ఉచిత యోగ,ధ్యాన శిక్షణ తరగతులు




**కాటారం,ఏప్రిల్ 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శ్రీ రామచంద్ర మిషన్,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారి ఆద్వర్యంలో శుక్ర, శని,ఆది వారాల్లో సాయంత్రం 6.00 గంటల నుండి 7.30 వరకు ఉచిత యోగ,ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి అవకాశాన్ని కాటారం సబ్ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకో గలరని ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ జనగామ కర్నాకర్ రావు ఒక ప్రకటనలో తెలియజేసాడు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ..యోగా,ధ్యానం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు.రెగ్యులర్ యోగాభ్యాసం,ధ్యానం మానసిక,శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని,ధ్యానం చేయడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని,ఇది మన ఏకాగ్రతను పెంచుతుందని, ధ్యానం ఒత్తిడిని తగ్గిస్తుంది అని సూచించారు. ధ్యానంతో మనసు ప్రశాంతంగా ఉంటుందని, దీంతో ప్రతి పనిని మెరుగైన రీతిలో చేయ గలుగు తున్నామని,మరోవైపు ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.అనేక ఆరోగ్య సమస్యల నుండి విముక్తి పొందు తామని,యోగాభ్యాసం బలహీనమైన కండరాలు,ఎముకలను బలంగా చేస్తుందని అన్నారు.కాబట్టి ఈ మూడు రోజుల ఉచిత యోగ ధ్యాన శిక్షణ శిబిరాలను ఈ ప్రాంత ప్రజలు, యువకులు,మహిళలు అందరూ సద్వినియోగం చేసుకో గలరని కోరాడు.

## పలుగ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు

**కాటారం,ఏప్రిల్ 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు గ్రామాలలో శుక్రవారం రోజున మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పర్యటించారు.వివరాల్లోకి వెళితే ప్రతాపగిరి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం దండవేన శ్రీనివాస్ మరణించగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసాడు.అలాగే కాటారం గ్రామ పంచాయతీ లోని సబ్ స్టేషన్ పల్లెలో బట్టలశెట్టి అనూష - సత్యం దంపతుల నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రామిల్ల కిరణ్,పంతకాని సడువలి,వూర వెంకటేశ్వరరావు,మందల లక్ష్మారెడ్డి,కొండగొర్ల వెంకటస్వామి,గాలి సడువలి,వంగల రాజేంద్ర చారీ,ఉప్పు సంతోష్,గుండ్లపల్లి అశోక్, చీమల వంశీ,కొండపర్తి రవి,పాగే రజాకర్, జక్కుల రాజేందర్,పర్శవేన కొమురయ్య,బియ్యని రాజయ్య,కాటవేన చంద్రయ్య,దండబోయిన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





### కామ్రేడ్ కందుకూరి రమణ మరణం ఫెడరేషన్ ఉద్యమాలకు

# తీరని లోటు : మైసా శ్రీనివాస్







**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 18, నవభూమి ప్రతినిధి:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీచర్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పీ.టి.ఎఫ్) రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కామ్రేడ్ కందుకూరి రమణకు మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రమణతో కలిసి పనిచేసిన టి.పీ.టి.ఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ, టి.పీ.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నాతో కలిసి పనిచేసిన ఉపాధ్యాయ ఉద్యమ సహచరుడు కందుకూరి రమణ మృతిచెందడం చాలా బాధాకరమని, 2019లో టి.పీ.టి.ఎఫ్ లో రెండు సంస్థల విలీనానికి జరిగిన చర్చల్లో రమణ టి.టీ.ఎఫ్ రాష్ట్ర బాధ్యుడిగా 9 నెలల పాటు చర్చల్లో పాల్గొన్నారని, 2020 జనవరిలో రెండు సంస్థలు టి.పీ.టి.ఎఫ్ లో విలీనం అయిన సందర్భంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై నాతో కలిసి రెండు సంవత్సరాలు పని చేశారని గుర్తు చేసుకున్నారు.రమణ మంచి మనిషి, కలివిడిగా ఉండే వ్యక్తి, ఎవరినైనా గౌరవించే విలువలు కలిగి ఉండేవారని, చర్చల సమయంలో సమన్వయంతో ఉండేవారని, రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఎజెండా రూపకల్పనలో, ఫెడరేషన్ ను పటిష్టపరిచే పనిలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో 1970-80 దశకాలలో జరిగిన ప్రజాస్వామిక, విప్లవోద్యమాల్లో విద్యార్థిగా ఉన్నప్పుడే పాల్గొన్నారని, ఆయన మరణం ఫెడరేషన్ ఉద్యమాలకు తీరని లోటని మైసా శ్రీనివాస్ అన్నారు. అనంతరం రమణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, రాష్ట్ర కౌన్సిలర్ చంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సంగ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, గణపురం బిక్షపతి, సజ్జనము విద్యాసాగర్, తీగల రమేష్, నాయకులు కోడెం శ్రీనివాస్, ధరావత్ మోహన్, రహీముద్దీన్, సోమ రవి, పొద్దుటూరి రమేష్, జి.ఉప్పలయ్య, ధనుంజయ నాయుడు, జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకులతో పరామర్శకు వెళ్లడంలో

# అంతర్యం ఏంటీ అని అడగడంలో తప్పేముంది

### జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య



**మంగపేట,ఏప్రిల్ 18(నవభూమి):** జాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయి బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరామర్శకు వెళ్లడం ఏంటి అని అడగడం లో తప్పేముంది అని జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య అన్నారు. మంగపేట మండల కేంద్రం లో మాజీ ఎంపీటీసీ చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం కి హాజరైన ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ మొన్నటి రోజున మంగపేట మండలం మల్లూరు మోట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నరసింహారావు ఇటీవలే కురిసిన వడగండ్ల వానకు పంట నష్టం చెందిందని తీవ్ర మనస్తాపం కు లోనయ్యి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా హుటా హుటిన హాస్పటల్ కు తీసుకువెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చికిత్స చేయిస్తున్న తరుణంలో దురదృష్ట శాతం స్వర్గస్తులవ్వగా వారి హాస్పటల్ బిల్లును మంత్రి సితక్క చెల్లించి ప్రభుత్వం నుండి కచ్చితంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు, మొన్నటి రోజున ఆ కుటుంబ సభ్యులను పరామర్శ చేయడానికి వచ్చిన రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్, భద్రాచలం డీసీసీ అధ్యక్షులు పోదేం వీరయ్య వచ్చిన సందర్బంలో లోకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డికి గాని మండలం లో వున్నా కాంగ్రెస్ పార్టీ నాయకుల కు గాని ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా రావడం పట్ల మండల అధ్యక్షులు అడగడం లో తప్పేమిలేదు అని, అదేవిధంగా ఈ నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఆదివాసీ ఆడబిడ్డ సీతక్క కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నప్పుడు శతవిధాల వారి వారి స్థాయిలను బట్టి ఓడగొట్టేందుకు ప్రయత్నం చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను వీరన్నతో పరామర్శకు తీసుకెళ్లడం ఎంతవరకు సబబు అని అదే విషయాన్ని మండల అధ్యక్షులు అడగడంలో తప్పేముందని తెలియజేస్తూ గతంలో రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క పై కొన్ని సందర్భాలలో విమర్శలు చేసినప్పుడు ఆదివాసి సంఘాల తరఫున ఎందుకు ప్రశ్నించలేదు దయచేసి సంఘాల ముసుగులో రాజకీయం చేయడం పద్ధతి కాదు అని వివరిస్తున్నాం.ఈ కార్యక్రమం చాద మల్లయ్య,సున్నం అనందం, కోరం అబ్బయ్య, పోదేం నగేష్,అనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాపాక

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 18** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ బాక్స్ ను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ..హైదరాబాద్ సీతాఫల్ మండి సికింద్రాబాద్ లో ఏప్రిల్ 21న జరగబోయే ప్లీనరీ ఉద్యమకారుల సమావేశానికి ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ సంఘీ వెంకన్న యాదవ్, మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, గుగులోత్ రాములు నాయక్,నారగోని ఎల్లయ్య, ఐరెన్ల మార్కండేయ, యతిపతి శ్రీకాంత్, కొత్తకొండ వాసు, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## రాజ్యాంగ విరుద్ధమైన విలేజ్ డెవలఫ్ కమిటీలను నిషేధించాలి



**మంగపేట, ఏప్రిల్ 18(నవభూమి):** నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి, శ్రీరామనవమి నాడు గుడిలోకి వచ్చిన మహిళలను గెంటివేసి అవమానపరిచి,ఉపాధి కల్పించే ఈత చెట్లను తగులబెట్టిన విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంగపేట మండలం కల్లు గీత కార్మిక సంఘం డిమాండ్ చేశారు,ఈ మేరకు మంగపేట మండలం లో ఆయనగీత కార్మికుల తో నిరసన చేయడం జరిగింది. ఈసందర్భంగా కె జి కె ఎస్ జిల్లా కమిటీ సభ్యులులో డే శ్రీనివాస్ మాట్లాడుతునిజామాబాద్ జిల్లా తాళ్లరాంపూర్లో జరిగినసంఘటన దృష్ట్యా విలేజ్ దేవాల్ప్ కమిటీ పెద్దలను తక్షణమే అరెస్ట్ చేయాలనీ రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు..రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగపేట మండల వ్యాప్తంగకల్లు గీత కార్మికులు తాటి వనాల దగ్గర నిరసనతెలియ చేయడం జరిగింది. ప్రభుత్వా యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి కల్లు గీత కార్మికుల ను ఇతర చేతి వృత్తి దారులను వారి వృత్తులు చేసుకోవడానికి రక్షణ కల్పించాలని మంగపేట మండల గౌడ సంఘం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కె జి కె ఎస్ జిల్లా కమిటీ సభ్యులు లోడే శ్రీనివాస్ గౌడు, మండల గౌడ సంఘము అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడు గాజుల ఈశ్వర్ గౌడు, గాజుల వెంకటేశ్వర్లు గౌడ్, గంట చిట్టిబాబు గౌడ్, బూర శ్రీనివాస్ గౌడ్, కమలాపూర్ గ్రామం గౌడ సంఘం నుండి పానుగంటి వెంకటేశ్వర్లు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, జాడి శేఖర్ గౌడ్, బూర సాంబయ్య గౌడ్, పంజాల సత్యం గౌడ్, పందాల హరిబాబు గౌడ్, ఓరగంటి రాంబాబు గౌడ్, బూర నరేష్ గౌడ్, గుండెబోయిన శీను గౌడ్,శేఖర్ గౌడ్ కోరుకొప్పుల రాము గౌడ్, కోరుకొప్పుల సత్యం గౌడ్, కుప్పల పున్నం రావు గౌడ్, చిన్న చంద్రం గౌడ్, పెద్ద చంద్రన్న గౌడ్,ఉడుగుల సాంబయ్య గౌడ్ వీరితో పాటు మిగతా గ్రామాల నుండి 40 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన వరంగల్ ఎంపీ

## వరంగల్ ఎంపి, డాక్టర్ కడియం కావ్య

**జనగామ.నవభూమి ప్రతినిధి ఏప్రియల్18** జిడబ్ల్యుఎంసి పరిధిలోని 11వ డివిజన్ షాలిమార్ హోటల్ లైన్లో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి 15 లక్షల రూపాయల విలువ గల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వరంగల్ఎంపీ మాట్లాడుతూ,రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయముతో ఉందని స్పష్టం చేశారు.



# విశ్వాసనామ సంవత్సర ఉగాది టు ఉగాది డైరీ ఆవిష్కరణ

**మంగపేట,ఏప్రిల్ 18(నవభూమి):** పురాతనమైన ప్రాచీనమైన శ్రీ హిమాచల మల్లూరు నరసింహస్వామి దేవస్థానంలో జిల్లాలో పర్యటన భాగంగా ములుగు జిల్లాలోని ఈ దేవాలయాన్ని సందర్శించి గర్భాలయంలోని లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు నిర్వహించి 2025 విశ్వాస నామ సంవత్సర ఉగాది టు ఉగాది డైరీ ని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ గౌరవ అధ్యక్షులు మక్కామల రాజశేఖర్ శర్మ, ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్ర శర్మ, కారంపొడి పవన్ కుమార్ చార్యులు, మరియు ఆలయ సిబ్బంది అజయ్, సుధీర్ తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల కొరకు నిధులు కేటాయిస్తూ తెలంగాణ రాష్ట్రం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలని ఆలయాలు పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలని ఒక ఆకాంక్షతో పనిచేస్తున్నారని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అర్చక ఉద్యోగులతో త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేయడానికి అంగీకారం తెలిపారని ఆ సదస్సులో తెలంగాణ రాష్ట్రంలో అర్చక ఉద్యోగులు ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలు కూడా పరిష్కారం కాబోతున్నాయని ఉపేందర్ శర్మ పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి సన్నిధిలో మే 15 నుంచి 26వ తారీకు వరకు జరిగే త్రివేణి సంఘంలోని అంతర్వాహిని సరస్వతి నది పుష్కరాలు



వైభవంగా నిర్వర్తించడానికి ప్రయాగ్రాజులు ఏ విధంగా నిర్వర్తించారో ఆ విధంగా నిర్వర్తించడానికి అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్, దేవాదాయ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ప్రత్యేక చొరవ చూపి కోట్లాదిమంది హిందువులు పుణ్యా స్నానాలు చేయాలని సంకల్పంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రం ఏ కాకుండా ఇతర రాష్ట్రాల నుండి తరలివచ్చి ఈ పవిత్రమైన నది స్నానాలు చేయాలని గంగు ఉపేందర్ శర్మ కోరారు.

## శతాబ్ద కాల బంగారం ధరల గణనీయమైన మార్పులు: 1925 నుంచి

# 2025 వరకు చరిత్రాత్మక ప్రయాణం

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 18, నవభూమి:** బంగారం ధరలు గడచిన 100 సంవత్సరాలలో ఆకాశమే హద్దుగా పెరిగాయి. 1925లో 10 గ్రాముల బంగారం ధర కేవలం రూ.18.75గా ఉండగా, 2025 నాటికి అదే బంగారం ధర రూ.96,000కి చేరడం ఆర్థిక రంగంలోని తీవ్రమైన పరిణామాలను స్పష్టంగా చూపిస్తోంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిణామాలు కలిసి బంగారం విలువను పెంచడంలో కీలక పాత్ర పోషించాయి.1925 నుంచి 1930 మధ్య కాలంలో బంగారం ధరలు సుమారుగా స్థిరంగా కొనసాగాయి. అప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించడంతో, బంగారం ధరలు మెల్లిగా పెరిగి 1932 నాటికి రూ.23.06గా నమోదయ్యాయి. ఆ సమయంలో బంగారాన్ని సంపద, భద్రతా చిహ్నంగా ఉపయోగించడమే ప్రధాన లక్ష్యంగా ఉండేది.ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రభావంతో 1940 నాటికి బంగారం ధర రూ.36.05కి పెరిగింది. యుద్ధ కాలంలోని ఆర్థిక అస్థిరతలు, అంతర్జాతీయ బంగారు నిల్వలపై పెరిగిన ఆధారపడుదల ధరలను చక్కగా ప్రేరేపించాయి. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో 1947 నాటికి బంగారం ధర రూ.88.62గా పెరగడం ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసిన తొలికాలానికి సూచికగా నిలిచింది.1950వ దశకం ప్రారంభం నుండి 1960 వరకు బంగారం ధరలు చాలా వరకు స్థిరంగానే కొనసాగాయి. అయితే, 1968లో బంగారం ధరల్లో గణనీయమైన పెరుగుదల చోటు చేసుకొని రూ.162ను తాకింది. ఈ కాలంలో అంతర్జాతీయంగా జరుగుతున్న చమురు సంక్షోభం, అమెరికా డాలర్ బలహీనత వంటి అంశాలు బంగారం ధరల పెరుగుదలకి కారణమయ్యాయి.1970 నుంచి 1980 దశకం వరకు బంగారం ధరలు ఊహించని రీతిలో పెరిగాయి. 1974లో రూ.506గా ఉన్న 10 గ్రాముల బంగారం ధర, 1980 నాటికి రూ.1330కి పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న నిధుల మార్పిడిలు, పెట్టుబడిదారుల ముడి వస్తువులపై పెట్టుబడి మక్కువ పెరగడం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.1980ల చివరికి బంగారం ధరలు మరింత పెరిగి 1990 నాటికి రూ.3200కు చేరాయి. గ్లోబలైజేషన్ ప్రారంభ దశలో, దేశీయంగా గల ప్రభుత్వ విధాన మార్పులతో, బంగారం మళ్లీ పెట్టుబడిదారుల నమ్మకాన్ని పొందింది. 2000 నాటికి బంగారం ధర రూ.4400గా నమోదవడం గమనార్హం.21వ శతాబ్దం ప్రారంభం నుండి బంగారం ధరలు మరోసారి వేగంగా పెరుగడం ప్రారంభమైంది. 2010 నాటికి ధర రూ.18,500కు చేరగా, 2020 నాటికి ఇది రూ.48,480కి పెరిగింది. ప్రత్యేకించి కరోనా మహమ్మారి నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితి కారణంగా బంగారం మరోసారి భద్రతా పెట్టుబడి సాధనంగా మారింది. అనేక దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు బంగారంపై ఆసక్తి చూపడంతో ధరలు పెరుగడం కొనసాగింది.2023 నాటికి బంగారం ధర రూ.60,000కు పెరిగింది. ఆ తర్వాతి ఏడాది, 2024లో ఇది రూ.80,000ను అధిగమించింది. తాజా గణాంకాల ప్రకారం 2025 నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.96,000గా నమోదు కావడం చరిత్రాత్మకమైన విషయం. ఈ పెరుగుదల పాక్షికంగా అంతర్జాతీయ ముడి చమురు ధరలు, అమెరికా డాలర్ వ్యాల్యూషన్, ఆర్థిక వ్యవస్థల అస్థిరతలు, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం, చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం వంటి అంశాలకు కారణమయ్యాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈ శతాబ్ద కాల ప్రయాణంలో బంగారం ధర దాదాపు 5117 రెట్లు పెరిగినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. బంగారం ఇప్పటికీ భద్రత, సంపద చిహ్నంగా కొనసాగుతూ, పెట్టుబడిదారులకు నమ్మకమైన మాధ్యమంగా నిలుస్తోంది. ప్రపంచ ఆర్థిక మార్పిడుల్లో బంగారం తన ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటూ ముందుకు సాగుతున్నది.

# తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండానే శ్రీ రామ రక్ష

**దుగ్గొండి, నవభూమి,:** వలసవాదుల చేతులలో బందీ అయిన తెలంగాణ ప్రాంతానికి విముక్తి కల్పించిన గులాబీ జెండాయే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని వరంగల్ జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దేశాయిపల్లి, రేబల్లె, పొనకల్, రాజ్య తండా, లక్ష్మీపురం గ్రామాల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలుకతుర్తిలో ఈనెల 27న నిర్వహించే భారీ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిగా తరలి మహాసభను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు.అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ మెరుగు రాంబాబు, కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, బొంపల్లి రజనీకర్ రెడ్డి, ఊరటి రవి, గుండెకారి రంగారావు, ల్యాండ రమేష్, కామిశెట్టి ప్రశాంత్, గుడిపల్లి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచులు అజ్మీర రవీందర్, పాశం పోషాలు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి



మామునూరు సుమన్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే జనగామలో బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ క్యాంప్

## సబ్ డివిజనల్ ఇంజనీర్,చంద్రగిరి.ప్రసాద్



**జనగామ నవభూమిప్రతినిధి ఏప్రిల్18:** జిల్లా పరిధిలోని వినియోగ దారులకు, జనగామ టెలిఫోన్ ఎక్చేంజ్ పరిధిలో నేడు శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు కస్టమర్ సర్వీస్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సబ్ డివిజనల్ ఇంజినీర్ చంద్రగిరి ప్రసాద్ తెలిపారు. ఈక్యాంపులో బిఎస్ఎన్ఎల్ వివిధ సర్వీసులు, మొబైల్, ఇంటర్నెట్, వైఫై, సిగ్నల్ సమస్యలు పరిష్కరించ బడునని ఆయన పేర్కొన్నారు. ఈక్యాంప్లో వరంగల్ ఏజీ ఏం దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని చెప్పారు. ఈకస్టమర్ సర్వీస్ క్యాంప్ను వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోగలరని ప్రసాద్ కోరారు. ఈకార్యక్రమంలో ఎస్.డి.ఇలు శ్రీహరి,రాంప్రసాద్,షఫీక్ తదితరులు పాల్గొంటారు.

# అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

**కాటారం,ఏప్రిల్ 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరాంపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలను శంకరాంపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. వాహనాలకు అడ్డుగా నిలబడి నిరసన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాల సాయంతో చేపట్టిన తవ్వకాలను అడ్డుకుని,మట్టిని తరలిస్తున్న వాహనాలను నిలిపివేశారు. సారవంతమైన మట్టిని తరలిస్తే తాము తీవ్రంగా నష్ట పోతామని రైతులు వాపోయారు. రైతులకు ఉపయోగపడే మట్టిని అక్రమంగా తరలించడం పై ఉన్నతాధికారులు స్పందించి మట్టి తవ్వకాలను ఆపాలని గ్రామస్తులు కోరారు. పగలు,రాత్రి తేడా లేకుండా మట్టి తవ్వకాలను కొనసాగిస్తూ వాహనాల ద్వారా అక్రమ రవాణా చేసి సొమ్ము చేసు కుంటున్నారని, మట్టి తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని,అన్ని బొందలు,పొక్కలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని,మట్టి తవ్వకాల తో పండించే పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లు తుందని రైతులు,గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాల పై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మట్టి తవ్వకాల పై పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినా కూడా పలితం లేదని,కొంత మంది అధికారుల కనుసైగల్లోనే ఈ మట్టి తవ్వకాల దందా కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ మట్టి తవ్వకాల పై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- ఒక లక్ష చొప్పున తొలి దశ బిల్లులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్18** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం తెలిపారు. ఈసంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే ఒక లక్ష రూపాయలు పైకప్పు స్థాయిదాటినతర్వాత మరో లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన ఒక లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ.5 లక్షలను ప్రభుత్వం లబ్ధి దారులకు చెల్లిస్తోందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం(716) మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఇందులో (354) మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా(97) మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడతగా. బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి ఒక లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జిల్లాకి సంబంధించిన బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటి వరకు మొత్తం (43) మంది లబ్ధిదారులకు రూ ఒక లక్ష చొప్పున (గురువారం) వారి అకౌంట్లలోకి ప్రభుత్వంనగదుజమచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా నేడు జమ అవుతాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధి దారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండల స్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే 2వ తేదీన గ్రామ పంచాయతీ వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, మే5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. జనగామ జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారుల వివరాలిలా ఉన్నాయి. చాలా సంతోషంగా ఉందని,ఇళ్లు లేదని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిని మంజూరు చేసిందని, బేస్మెంట్ పూర్తి కాగా రూ. ఒక లక్ష అకౌంట్ లోకి వచ్చాయని,నేటి నుంచి ఇటుక గోడల నిర్మాణం మొదలవుతుందని అన్నారు. ఈ సందర్భంగా చాలా ఆనందంగా ఉందని మర్రోజు రేణుక, నర్మేట మండలం, బొమ్మకూర్ గ్రామనికి చెందిన బాధితురాలు మర్రోజు.రేణుక ఇల్లుమాకుఉందని గర్వంగా చెప్పుకుంటామని తెలిపారు. మాకు ఇల్లు లేదని అద్దెకు ఉంటున్నామని సొంత ఇల్లు ఉంటే బాగుండని అనుకునేవాళ్లమన్నారు సీఎం సారు పుణ్యమా అని ఇల్లు వచ్చిందని మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉందని మాకుటుంబం అంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామన్నారు. ఇప్పుడు మాకు కూడా సొంత ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటామని జనగామ మండలం, ఎర్రగుంట తండా గ్రామానికి చెందిన బాధితురాలు గోనే.హంసమ్మముఖ్యమంత్రి సారుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. సొంత ఇల్లు లేక గుడిసెలో ఉంటున్నామని ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నామనీ మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే అర్హులకు ఇల్లు ఇస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పేదోళ్ల సొంతింటి కళ నెరవేర్చిన సారు నిండునూరేళు బతకాలనీ., తరిగొప్పుల మండలం, వాచ్యా తండా గ్రామానికి చెందిన బాధితురాలు ముదావత్.శిరీష తెలిపారు.









# మే7న శ్రీ కనకదుర్గ మాత మూడో వార్షికోత్సవం

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి, ఏప్రిల్ 18** మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీకనక దుర్గ అమ్మవారి3వ వార్షికోత్సవాన్ని మే 7 బుధవారం రోజున ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని శ్రీకనకదుర్గ అమ్మవారి ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. శుక్రవారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్రెడ్డి ఆధ్వర్యంలో కుల సంఘాల పెద్దలు, యువకులు కలిసి వార్షికోత్సవం తేదీని నిర్ణయించారు. శ్రీకనకదుర్గ అమ్మవారి 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవిశ్వవసునామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి మే7బుధవారంరోజున శ్రీకనకదుర్గ అమ్మవారికిపంచామృతఅభిషేకం,నిత్య అర్చన కార్యక్రమాలతో పాటు విశేషంగా మూలమంత్ర హవనాధి(హోమం) కార్యక్రమాలు జరగనున్నాయన్నారు,అదేరోజు సాయంకాలం బోనాల కార్యక్రమం ఉన్నదని, మరుసటి రోజు మే 8 గురువారం రోజున బలిహరణ కార్యక్రమం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని అన్ని కులాలకు చెందిన భక్తులందరూ దేవాలయానికి వచ్చి అభిషేక అర్చనహోమ కార్యక్రమంలో పాల్గొని, బోనాల సమర్పించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరంణతో శ్రీకనకదుర్గ పరమేశ్వరిఅమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, అర్చకుడు జీడికంటి వరుణా చార్యులు శ్రీకనకదుర్గ అమ్మవారి ధర్మకర్తల మండలిసభ్యులు పండుగ రాజేశ్వర్,పండగ బుచ్చయ్య, అన్నికులసంఘాల పెద్దలు ,యువకులు చొక్కం రాములు,పండుగ రవి, తాటికొండ.రమేష్,ఎడమ.కట్టమల్లు ,నర్రెంగల చేరాలు,తాటికొండ సంపత్ పొన్నం రాజు, ఉమ్మగొని రాజు, పొన్నం రఘు,డాక్టర్ వైట్ల బిక్షపతి,సిద్దుల సుదర్శన్, సానాది రాజు,బలిజ రాజు, కర్ణకంటి మహేందర్,శ్రీరామోజు ఆంజనేయులు, మార పాక రాములు, మారపాక కిషన్, మారపాక రాజు, ప్రభాకర్, బొంకూరి యాదగిరి, అక్కెనపల్లి సత్తయ్య, అక్కెనపల్లి బిక్షపతి, కుంబోజి గౌరేష్, అక్కెనపల్లి మల్లయ్య, రాములు, ఏదునూరి అగాదం, ఏదునూరు సాంబయ్య పాల్గొన్నారు.



# ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**హనుమకొండ నవభూమి:** ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అనగోని సదానందం గౌడ్ తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో అన్ని వసతులు ఉన్న పాఠశాలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, ప్రత్యేక సబ్జెక్టుల ( మైనర్ మీడియా) విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందే చేరుకోవాలని సూచించారు. ఇప్పటికే విద్యార్థులకి హాల్ టికెట్లు జారీ చేశామని, ఇంకా పొందని వారు సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడితే చట్టారీత్య చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు, సిబ్బందికి సెల్ ఫోన్స్ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని స్పష్టం చేశారు. పరీక్షలకు సంబంధించిన సందేహాలు ఉంటే స్టడీ సెంటర్ల నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి పదోతరగతి, ఇంటర్ పరీక్ష రాసే విద్యార్థులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 10వ తరగతి విద్యార్థులు 2,679 మంది, ఇంటర్ విద్యార్థులు 4,707 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. వీరి కోసం మొత్తం 34 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి 34 మంది %జ. ూ% లు, 35 మంది %ణ. ూ%. లు, 9 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 35 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 418 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తిస్తారని వివరించారు. ఈనెల 26 నుంచి మే 3 వరకు ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 80084 03631, 93460 20003 సెల్ ఫోన్ నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

# అగ్గలయ్య పేరును మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడమే లక్ష్యం

**హనుమకొండ నవభూమి:** అగ్గలయ్య పేరును మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అగ్గలయ్య గుట్ట అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు శ్రీకారం చుట్టిందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని అగ్గలయ్య గుట్టను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మన పూర్వీకుల కృషిని ప్రతిబింబించే వారసత్వ సంపదలను సంరక్షించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు అందించాలన్నది తన లక్ష్యం అన్నారు. అందుకే కేసీఆర్ హయాంలో అగ్గలయ్య గుట్టకు చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి వందల ఏళ్లనాటి జైన విగ్రహాలు కలిగిన గుట్టను రూ. 1.5 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో మరుగునపడిన ఈ ప్రదేశాన్ని ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దినందుకు సంతోషంగా ఉందన్నారు. తద్వారా అగ్గలయ్య చరిత్రకు గుర్తింపు లభించిందని అన్నారు. అగ్గలయ్య పశ్చిమ చాళుక్యులు, కల్యాణి చాళుక్యుల కాలంలో సేవలందించిన ప్రాచీన వైద్య నిపుణులని ఆయన చేసిన వైద్య సేవలు, పరిశోధనలు మన ప్రాంత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. జైన సంప్రదాయానికి చెందిన ప్రాచీన జినాలయాలు, విద్యా కేంద్రాలు, వైద్య సేవలకు కేంద్రంగా ఈ ప్రాంతం ఉందేదని, అటువంటి చారిత్రక ప్రదేశాలను గుర్తించి తరతరాల పాటు గుర్తుంచుకునే విధంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు గండ్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్ చారి, మూటిక రాజు, బయ్య శోభన్, పులి అర్జున్, రవీందర్, హరికృష్ణ, కొండ బాబు, సమ్మయ్య, జబ్బర్ పాషా, సందీప్ పాల్గొన్నారు.

# బరాజ్‌లు కట్టించింది కేసీఆరే

**జఫర్‌గఢ్, నవభూమి,:** కాళేశ్వరం, సమ్మక్క-సారక బరాజ్‌తో పాటు అన్ని రిజర్వాయర్లు కట్టించింది కేసీఆరే అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాలకు దీటుగా కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అండగా నిలిచిందన్నారు. గురువారం స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్‌లో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రజతోత్సవ మహాసభకు ఉమ్మడి వరంగల్ జిల్లా కంటే అధిక సంఖ్యలో హాజరవుతామని హామీ ఇచ్చిన కార్యకర్తలు మాట మీద నిలబడతారని అన్నారు. శ్రేణులకు అండగా ఉండి కాపాడుకుంటామన్నారు. కడియం శ్రీహరి నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చింది మాట్లాడడం సరికాదని, ప్రతీ ది రికార్డు ఉంటుందన్నారు. కాంగ్రెస్ సర్కారు 34 రోజులు మోటర్లు ఆన్ చేయకుండా రైతులకు సా గునీరు అందించకపోవడంతో 30 శాతం పంటలు ఎండిపోయాయని, రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ధర్నా చేపడితేనే అప్పుడు సాగునీరు అందించారని పేర్కొన్నారు. 2014 నుంచి 2023 వరకు ఈ నియోజకవర్గంలో కడియం చేసిన అభివృద్ధిపై ఒక్క శిలాఫలకం చూపిస్తే ము క్కు నేలకు రాస్తానని పల్లా సవాల్ విసిరారు. నీ ఆంధ్రా అల్లుడు, బినామీ పేర్లతో ఉన్న భూముల వివరాలను బయటపెడతానన్నారు. దేవునూరు లో 50 ఎకరాలు, ముప్పారంలో 25 ఎకరాల్లో రెం డు నెలల క్రితం బినామీలతో సాగు చేసిన వివరాలు, రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో బినామీ భూములు, జఫర్‌గఢ్ మండలంలో కొత్తగా కట్టే స్కూల్ వద్ద కబ్జాకు యత్నిస్తున్న విషయాలను ఆధారాలతో చూపిస్తానన్నారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి తన ఎమ్మె ల్యే పదవికి రాజీనామా చేయాలని రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వయస్సు పైబడిన కొద్దీ శ్రీహరి తనను, రాజయ్యను సంస్కారం మరిచి నీచ పదాలను వాడుతున్నాడని, మార్చుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని అన్నారు. చలో ఎల్కతుర్తి మహాసభ వాల్ పోస్టర్‌ను పల్లా, రాజయ్య ఆవిష్కరించారు. అనంతరం జఫర్‌గఢ్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 15 మంది కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, జఫర్‌గఢ్ మండల ఇన్‌చార్జి పసునూరి మహేందర్, మా జీ జడ్పీటీసీ మారపాక రవి, ఆకుల కుమార్, ఇనుగాల నర్సింహారెడ్డి, చల్లా చందర్ రెడ్డి, అక్కనపల్లి బాలరాజు, కనకం గణేశ్, లకావత్ చిరంజీవి, తాటికొండ సురేశ్‌కుమార్, పొన్న రంజిత్, కుంభం కుమార్, అనుమాల మల్లేశం, బంగ్లా శ్రీను, మారపాక రవి, జయపాల్‌రెడ్డి, శంకర్, బుచ్చయ్య, సోమిరెడ్డి, కవిత, రాధిక, ఆయా గ్రామాల క్లస్టర్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.



# చకచకా ఏర్పాట్లు

**ఎల్కతుర్తి, నవభూమి:** బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. గడువు సమీపిస్తుండడంతో సభ ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరిస్తున్న నేతలు రేయింబవళ్లు అక్కడే ఉండి తమకు అప్పగించిన పనులు పూర్తి చేస్తున్నారు. సిద్దిపేట-వరంగల్-కరీంనగర్ రూట్ల లో వచ్చే వాహనాల కోసం ఇప్పటికే పార్కింగ్ స్థలాలను గుర్తించారు. సభకు వచ్చే చిన్న చిన్న రూట్లలో సైతం తాత్కాలిక రోడ్లను వేస్తున్నారు. సిద్దిపేట రూట్‌కు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రా వు, కరీంనగర్ రూట్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ రూట్‌కు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు తీసుకొని పనిచేస్తుండగా, వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు నిత్యం అందుబాటులో ఉంటూ వాహనాల పార్కింగ్, సభ ఏర్పాట్లు, మంచినీళ్ల బాటిల్స్, మజ్జిగ ప్యాకె ట్లు తదితర వసతులపై సమీక్ష చేస్తున్నారు. మైదా నం సుందరీకరణ ఇన్‌చార్జిలుగా బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, నాగుర్ల వెంకన్న వ్యవహరిస్తున్నారు. సభకు వచ్చే మూడు ప్రధాన రూట్లలోనే కాకుండా వ్యవసాయ భూముల నుంచి సైతం తాత్కాలిక రోడ్లను నిర్మిస్తున్నారు. సభకు వచ్చే ప్రజల కోసం ఇప్పటికే 10 లక్షల వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకె ట్లు ఆర్డర్ ఇవ్వగా, అవసరమైతే మరో 5 లక్షల వరకు తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిర్వాహకులు చెప్తున్నారు. అలాగే సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే చికిత్స అందించేందుకు నాలుగు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచనున్నారు. ఆయా రూట్లల్లో మెడికల్ క్యాంపులను సైతం నిర్వహించనున్నారు. అత్యవసర చికిత్స అందించేందుకు స్థానికంగా ఉన్న ఫంక్షన్‌హాల్‌లో తాత్కాలికంగా 20 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బీఆర్ఎస్ జెండాలను రోడ్ల వెంట అమ్ముతుండడంతో అభిమానులు ఉత్సాహంగా వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఏదేమైనా బీఆర్ఎస్ రజతోత్సవ సభతో ఎల్కతుర్తి గులాబీమయంగా మారుతున్నది.

